నవభూమి
హైదరాబాద్
11 ఆగస్టు,2025 సోమవారం|పేజీలు:9
www.epaper.navabhoomi.in




చేస్తాం

# వర్షాకాలంలో క్షేత్ర స్థాయిలో ప్రజల ఇబ్బందులు దూరం

- వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా  చూడాలి
- రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి  పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్ట్ 10:** వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా  అన్ని విభాగాలు సమన్వయంతో వ్యవహరించాలని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి  పొన్నం ప్రభాకర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు లోపల  వర్షాకాలంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు ,సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్  , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో కలిసి జిహెచ్ఎంసి, హైడ్రా, జలమండలి, ట్రాఫిక్ , విద్యుత్ , ఇరిగేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దూరం చేసేందుకు చేపట్టిన



మాన్సూన్ సంబంధిత పనులు, రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్ వర్క్స్, డీ - సీలింగ్, రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా చేపట్టిన రోడ్డు మరమ్మత్తు, క్యాచ్ పిట్ పనులు, హైడ్రా సమన్వయంతో చేస్పడుతున్న పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లిజిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్‌లి  మంత్రికి వివరించారు. సివరేజ్, స్టార్మ్ వాటర్ కలిసే ప్రదేశాలను గుర్తించి వాటిని వేరు చేసే ఓవర్ ఫ్లో సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంత్రి కి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం లో అధికారులకు పలు సూచనలు చేశారు . హైదరాబాద్ సహా ఓ ఆర్ ఆర్ లోపల ప్రజలకు ఇబ్బందులు దూరం చేసేందుకు  జిహెచ్ఎంసి, హైడ్రా, జలమండలి, ట్రాఫిక్ , విద్యుత్ , ఇరిగేషన్, రెవెన్యూ , లేక్స్ విభాగం అధికారులు,సిబ్బంది  మరింత సమన్వయం , మరింత ప్రభావంతంగా పనిచే యాలన్నారు. వర్షకాలంలో వేగంగా సమస్యల పరిష్కారానికి లైజనింగ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఆ ప్రధాన బాధ్యత జిహెచ్ఎంసి తీసుకోవాలన్నారు. వర్షకాలంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సెలవులు రద్దు చేయాలన్నారు. సంక్షోభ, సంక్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు సమర్థత చూపుతూ వాటిని పరిష్కరించేందుకు ఉమ్మడిగా, కలసికట్టుగా కదలాలని చెప్పారు. వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ తాను 24 ౖ 7 అందుబాటులో ఉంటానని అన్నారు. పభుత్వ పరంగా ఏమైనా జోక్యం అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తానని మంత్రి తెలిపారు. వ్యర్థాలను లేక్




లు, చెరువులు, నాలాలలో వేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు.

**వర్షపు నీటి సంరక్షణ సామాజిక బాధ్యత**

వర్షపునీటి సంరక్షణ సామాజిక బాధ్యత అని మంత్రి తెలిపారు.  నగరంలో వాటర్ మేనేజ్మెంట్ కు జిహెచ్ఎంసి, హైడ్రా, జలమండలి  ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పైనే కాకుండా, ప్రజల పైన కూడా ఉందన్నారు. నగర ప్రజలను ఆ దిశగా చైతన్యం చేయాలన్నారు. వినని వారిని సామదాన దండోపాయాలను ఉపయోగించి ఇంకుడు గుంతలు, ఇతర మార్గాలను ఉపయోగించి వర్షపునీటి సంరక్షణ చేసేలా చూడాలన్నారు. అనంతరం మంత్రి అన్ని విభాగాల అధికారులతో కలిసి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో లిపాత్రికేయుల సమావేశంలి నిర్వహించారు. వర్షాల వల్ల నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి  ఇప్పటికే విస్పష్ట ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.  ప్రభుత్వ ముందుచూపుతోనే నగరంలో ప్రాణ ఆస్తి నష్టం



వాటిల్లలేదన్నారు. ప్రజలకు ఇబ్బంది వస్తే తమ దగ్గర ఉన్న ఏ వ్యవస్థ కైనా తమ సమస్యలను చెబితే వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో స్వల్ప సమయంలో అధిక వర్షాల వల్ల వరద ఓవర్ ఫ్లో అవుతుందని,  ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. దశాబ్దాలుగా ఉన్న ట్రాఫిక్ జామ్ సమస్యలతో పాటూ. వరద ముంపుకు శాశ్వత పరిష్కారం కోసం మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తుందని అన్నారు. సమావేశంలో హైడ్రా కమిషనర్ ఎ వి రంగనాథ్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్,జోనల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే

- సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం
- “డ్రంక్ డ్రైవింగ్ డ్రైవ్”లో దొరికిన 340 మంది
- 31 మందికి జైలు శిక్ష విధించిన న్యాయస్థానం







**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి ఆగస్టు 10:** మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వారాంతంలో నిర్వహించిన “డ్రంక్ డ్రైవింగ్ డ్రైవ్”లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 340 మందిని పట్టుకున్నారు. 288 ద్విచక్ర వాహనాలు, 13 ఆటోలు, 39 కార్లు ఉన్నాయి.
బీఏసీ (బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్) స్థాయి 35%-%200ఎంజి/100ఎంఎల్ మధ్య ఉన్నవారు 303 మంది, 201%-%300ఎంజి/100ఎంఎల్ మధ్య ఉన్నవారు 25 మంది, 301%-%500 ఎంజి/100ఎంఎల్ మధ్య 12 మంది ఉన్నట్లు ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన వారందరినీ న్యాయస్థానంలో హాజరుపరుస్తామని పేర్కొన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. మత్తులో వాహనం నడిపి ప్రాణనష్టం కలిగితే భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టం-2023లోని సెక్షన్ 105 (హత్యగా పరిగణించబడని నేరపూరిత నరహత్య) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కేసులో గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పోలీసులు స్పష్టం చేశారు.
గత వారం 4 నుంచి 8 తేదీల మధ్య పట్టుబడిన వారిలో మొత్తం 329 డీడీ కేసులను కోర్టు పరిష్కరించింది. న్యాయస్థానం 298 మందికి జరిమానాలు, 31 మందికి జైలు శిక్షలు విధించింది.  ఇద్దరికి 1 రోజు జైలు శిక్ష, 26 మందికి రెండు రోజులు జైలు శిక్ష, 1 వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష, ఇద్దరికి 4 రోజులు జైలు శిక్ష విధించబడిందని పోలీసులు వెల్లడించారు. మరో 16 మందికి న్యాయమూర్తి సామాజిక సేవ విధించారు. రోడ్లపై భద్రత కోసం మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజలను కోరారు.

# దంచికొడుతున్న వర్షం

**హైదరాబాద్ ప్రతినిధి-నవభూమి ఆగస్టు 10:** నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. బోడుప్పల్, మేడిపల్లి, ఉప్పల్,  కుత్బుల్లాపూర్, బహదూర్ పురాలో వరుణుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. అలాగే నగరంలో ఇవాళ సాయంత్రం 6 గంటల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ అధికారులు సూచిస్తున్నారు. అయితే ఇప్పటికే.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ అయిన సంగతి తెలిసిందే. అలాగే రానున్న 3 గంటల్లో నగరంలోని ప్రాంతాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో అమీర్‌పేట్, మైత్రివనం వద్ద వాటర్ లాగింగ్ పాయింట్స్‌నుహైడ్రాకమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు

# ఒక్క రూపాయి కూడా తాకలేదు

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ శ్రీను

## కానిస్టేబుల్ అనిల్, ఎస్ఐ లింగాన్ని అభినందించిన సీఐ రాజశేఖర్‌రెడ్డి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10 :** మరచిపోయిన బ్యాగులో ఉన్న లక్ష రూపాయలకు పైగా నగదును యథాతథంగా యజమానులకు అందించి ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట లెనిన్‌నగర్‌కు చెందిన లావణ్య, రామకృష్ణ ప్రియ అనే అక్కాచెల్లెలు ఆగస్టు 10న షాపింగ్ నిమిత్తం రాపిడో ఆటో బుక్ చేసుకుని కెపిహెచ్‌బీ రోడ్ నంబర్ 1 వద్ద దిగారు. ఈ క్రమంలో వారు తీసుకెళ్లిన బ్యాగును ఆటోలోనే మరిచిపోయారు. వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణం స్పందించిన పోలీసులు ఆటో డ్రైవర్ శ్రీనును సంప్రదించి స్టేషన్‌కు పిలిపించారు. బ్యాగులో ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఉండగా, ఒక్క రూపాయి కూడా తాకకుండా శ్రీను క్షేమంగా అప్పగించాడు. పోలీసుల సమక్షంలో బ్యాగు, నగదును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంలో సీఐ రాజశేఖర్‌రెడ్డి, పీసీ అనిల్, ఎస్ఐ లింగంను అభినందించారు. బాధితులు కేపీహెచ్‌బీ పోలీసులకూ, డ్రైవర్ శ్రీనుకూ కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన శ్రీనును స్థానికులు మెచ్చుకున్నారు.

# ఆలయ కమిటీ ఆహ్వానం



**ఉప్పల్ -నవభూమి-** ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హర హర కళా క్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, భ్రమరంభ సమేత మల్లికార్జున స్వామి ఆలయం కాప్రా తాటక తీరం లో జరిగిన కల్యాణ మండపం పునర్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

# నేడు నిరుద్యోగ కళాకారుల సమస్యల గురించి రాష్ట్ర నాయకుల సమక్షంలో చర్చ



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 : నిరుద్యోగ కళాకారులకు విజ్ఞప్తి అనువోజు వెంకన్న పిలుపు మేరకు నేడు 11-ఆగస్టు 25 ఉదయం 9-30 గంటలకు మాదాపూర్ లో గల సంస్కృతి క సారధి ఆఫిస్ కి ప్రతి ఒక్క నిరుద్యోగ కళాకారులు హాజరై మన సమస్యల గురించి రాష్ట్ర నాయకుల సమక్షంలో చర్చ జరుగును తప్పని సరిగా రాగలరని ఆయన కోరారు

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

■ గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుంది



**ఉప్పల్ -నవభూమి:** హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8లో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్,అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవలన్నారు. తీజ్ పండగ సందర్భంగా ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉంది. శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు. ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు. పూలను, ప్రకృతి ని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవటం మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలు అమీర్‌పేట్ బుద్ధ నగర్, మైత్రి వనం వద్ద సీఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :**ఆకస్మిక పర్యటన బుద్ధనగర్ లో డ్రైన్ సిస్టంను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసిన సీఎం కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ ఎక్కువ ఎత్తులో ఉండటంతో ఇరుకుగా మారి వరద తీవ్రత పెరుగుతోందన్న సీఎం వెంటనే డ్రైనేజీ సిస్టంను స్ట్రీమ్ లైన్ చేసి, వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని అధికారులకు సూచించిన సీఎం పక్కనే ఉన్న గంగూబాయి బస్తీ కుంటను కొంతమంది పూడ్చి వేసి పార్కింగ్ కు వినియోగిస్తున్నారని సీఎంకు పిర్యాదు చేసిన స్థానికులు గంగూబాయి కుంట ప్రాంతాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం ఒక ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం ఇటీవల వరద నీరు నిలిచిపోయిన మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం శాశ్వత పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం









# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

■ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్

■ కాంగ్రెస్ నాయకుడు సాధువు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బండి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10 :** ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బాలాజీ నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాధువు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం పార్టీ కార్యకర్తలు, అభిమానుల సందడిలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్, ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, అరవింద్, ప్రకాష్ ముదిరాజ్, సలీం, శివ చౌదరి, బాలరాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు





## సరసమైన ధరలకు చీరలకు కస్టమర్లకు అందించాలి: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నంబర్ 8 లో శ్రీ కాంచీపురం కామాక్షి వెడ్డింగ్ సిల్క్సను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు,శ్రీ కాంచీపురం కామాక్షి వెండింగ్ సిల్క్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరలో ప్రజలకు అందించాలని యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేతాజీ నగర్ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా



**ఉప్పల్ -నవభూమి :** నేతాజీ నగర్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ నందు నూతనంగా నిర్మించిన కమాన్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.కమాన్ కి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన యువ నాయకుడు బైరీ నవీన్ గౌడ్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జర్నలిస్టు శివాజీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డిని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమిలో శుక్రవారం. మర్యాద పూర్వకంగా సీనియర్ జర్నలిస్టు గ్యారంపల్లి శివాజీ తన పుట్టినరోజు సందర్భంగా కలువగా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శివాజీకి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

## ట్రాన్స్‌జెండర్లకు ఉచిత ఉన్నత విద్యను అందిస్తున్న

# డా. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10:** హైదరాబాద్, తెలంగాణ డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సమాన అవకాశాల ప్రణాళిక లో భాగంగా, తెలంగాణలోని ట్రాన్స్‌జెండర్లందరికీ ఉచిత డిగ్రీ కార్యక్రమాలను అందిస్తోంది. సమ్మిళిత విద్యలో ఇది ఒక అద్భుతమైన ముందడుగు, ఈ సౌకర్యాన్ని అందించిన మొదటి విశ్వవిద్యాలయంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిలిచింది ఈ వినూత్న పథకం కింద, 10o2 ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన ఏ ట్రాన్స్‌జెండర్ అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందించే డిగ్రీ కార్యక్రమాలలో దేనిలోనైనా చేరవచ్చు. నామమాత్రపు ?500 రిజిస్ట్రేషన్ రుసుము మాత్రమే వర్తిస్తుంది, అయితే విశ్వవిద్యాలయం అన్ని ట్యూషన్ ఫీజులను మినహాయించాలని నిర్ణయించింది.ట్యూషన్ ఫీజు మినహాయింపుతో పాటు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ట్రాన్స్‌జెండర్ విద్యార్థులకు ఉచిత కోర్సు మెటీరియల్ మరియు ఆన్‌లైన్ వనరులకు ఉచిత ప్రాప్యతను అందిస్తుంది, తద్వారా వారికి చదువుకావడానికి అన్ని సాధనాలు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తెలంగాణలోని వారికి దగ్గరలోని అధ్యయన కేంద్రాలలో కూడా తరగతులకు హాజరు కావొచ్చు, తద్వారా సులువుగా విద్యను పొందవచ్చు.

ఈ కొత్త విధానం ఎలాంటి వివక్షత కు తావులేకుండా , ఇప్పటివరకు విస్మృతికి గురైన వర్గాలకు విద్యను అందించాలనే విశ్వవిద్యాలయ లక్ష్యాన్ని మరింత విస్తరిస్తుంది. ఇప్పటికే ఈ విశ్వవిద్యాలయం జైలు ఖైదీలకు మరియు సైనిక సిబ్బందికి, వారి కుటుంబాలకు ఉచిత విద్యను అందించడంలో సుదీర్ఘ చరిత్రను కలిగి ఉంది, ఈ చొరవ డాక్టర్ అంబేద్కర్ బి ఆర్ ఓపెన్ యూనివర్సిటీ యొక్క సమానత్వం మరియు సమ్మిళిత సమాజాన్ని విద్య ద్వారా సృష్టించాలనే దృష్టికి నిదర్శనం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి మరియు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి అధికారం కల్పిస్తుంది.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా

# అడవి బిడ్డలకు ఉచిత ఉన్నత విద్య!!

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్
- ఘంటా చక్రపాణి సంచలన నిర్ణయం



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10:** చదువుకునే అవకాశాలు అందరికీ సమానంగా అందుబాటులోకి తేవడం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రవచించిన పరమోత్తర సామాజిక న్యాయం. కేవలం రిజర్వేషన్లు, కోటలతోనే ఇది సాధ్యమా అంటే కాదు. చదువు విషయంలో కేవలం కోటాలు మాత్రమే కాకుండా వాటాలు అందుతున్నాయా లేదా కూడా చూడాలి. డా. బీ. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాల్లో చదువుకు దూరమైన లక్షలాది మందికి ఉన్నత విద్య అవకాశాలు చేరువ చేసింది. కొత్త జీవితావకాశాలు అందించింది.ఈ లక్షలాది మందిలో ఎవరున్నారు అని కాకుండా ఎవరు లేరు అని ఆలోచిస్తే, కొన్నివర్గాలు తెగలు ఇంకా చదువుకు దూరంగా ఉన్నారనేది అర్థమయ్యింది. అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నత విద్యలో అత్యంత వెనుకబడి ఉన్నారని విశ్వవిద్యాలయం గుర్తించి ఒక సమాన అవకాశాల ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని నిర్ణయించిందని డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఘంట చక్రపాణి తెలిపారు . 90 శాతం దాకా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు అందులో సగం మహిళలు చదువుతున్న విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అని వివరించారు . కానీ కొన్ని వర్గాలు అందులో తగినంత కనిపించలేదు. తెలంగాణ లోని ఆదివాసీ తెగలు తగినంతగా ఉన్నత చదువుల్లోకి రాలేదని గమనించి వారికోసం ఒక ప్రత్యేక ప్రణాళిక తీసుకుని ముందుకు వచ్చింది. %జుౕనబఎఫ్అశీఅ ఫ్ ఎశీబతీ ౕశీశీతీర్‌వజూ% అనేది విశ్వవిద్యాలయం నినాదం తీసుకొని దానికి అనుగుణంగా మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ ఆదివాసులకు చేరువకాలేక పోయామని విశ్వవిద్యాలయం గమనించిందని తెలిపారు ఇలాంటి తరుణంలో ఆదివాసులకు, గిరిజనులకు చేరువవడం అంటే కేవలం దగ్గరలో చదువుకునే అవకాశం ఇవ్వడమే కాదని వారి చదువుకు కావాల్సిన వనరులు సమకూర్చుడానికి ప్రయత్నించాలని భావించిందని వివరించారు. విశ్వవిద్యాలయం డిగ్రీ కోర్సులకు దేశంలోనే అత్యంత తక్కువ ఫీజు ఏడాదికి 3400 రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నది. కానీ అనికూడా అడవి బిడ్డలకు భారమే కాబట్టి వారికి ఫీజు లేకుండా చదువు చెప్పాలని భావించి "ఆదివాసీ ఉచిత విద్యా ప్రణాళిక" ప్రారంభించింది. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు తదితర అడవిబిడ్డలకు అండగా నిలవడం, వారి నివాస ప్రాంతాలకు దగ్గర లో ఎలాంటి బోధన రుసుము లేకుండా కేవలం 500 రూపాయల అడ్మిషన్ ఫీజుతో ఉచితంగా చదువు చెప్పడం ఈ కార్యక్రమం ఉద్దేశంఅని స్పష్టం చేశారు.ప్రవేశం తో పాటు, పుస్తకాలు, ఇతర దృశ్య శ్రవణ వనరులు వారికి సమకూర్చి రాబోయే ఐదేళ్ళలో కనీసం ఒక వెయ్యి మంది ఆదివాసీ పిల్లలను పట్టభద్రులుగా నిలబెట్టాలన్నది లక్ష్యం. ఈ ఆలోచన ఆదివాసీ గూడేలకు చేరడానికి మీ అందరి సహకారం కావాలి. ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం లోకి తీసుకురావాలని కోరారు.ఈ విద్యాసంవత్సరం నుంచి ఈ కార్యక్రమం అమలులోకి వచ్చింది. ఇప్పుడు అడ్మిషన్లు జరుగుతున్నాయి. మీ వంతుకు ఒక పదిమందిని ఇందులో చేర్పించి "అంబేద్కర్" ఆశయానికి ఆలంబనగా నిలబడా లని పిలుపునిచ్చారు

## మచ్చ బొల్లారం డివిజన్లో విద్యుత్ దీపాల నూతన స్తంభాల ఏర్పాటు

- మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఆగస్టు 10:** డివిజన్ 133 లోని వడ్డెర బస్తీ-జొన్న బండ, భరత్ నగర్ కౌకూర్, మా సంతోషి కాలనీ, కొంపల్లి ప్రధాన రహదారి, గంగా అవెన్యూ, సాయి రెడ్డి కాలనీ, శ్రీనివాస కాలనీ మొదలైన వివిధ కాలనీలకు ?6 లక్షల విలువైన 20 విద్యుత్ స్తంభాలు, కేబుల్, లైట్లు మంజూరు చేయబడినట్లు మచ్చు బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు.ఈ స్తంభాలు వీధి దీపాలను బాగా మెరుగుపరుస్తాయి మరియు రాత్రి సమయంలో భద్రతను పెంచుతాయి, మా డివిజన్ ప్రజల లైటింగ్ అవసరాలను తీర్చడానికి సంబంధిత విభాగాలతో నిరంతర ప్రయత్నాలు చేయడం వల్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగలిగేయమని జితేందర్ నాథ్ చే ప్పారు

# సత్యనారాయణ కాలనీలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు- మాజీ చైర్మన్ చంద్రారెడ్డి




**నాగారం,ఆగస్టు10,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ కమిటీ హాల్ లో ఆదివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ సాయం సేవా సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సవంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వక్త. ఎం సూర్య నారాయణ మూర్తి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి,అక్క కిషోర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, సురేందర్ రెడ్డి, కృష్ణ చారి,బిజెపి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రోలో ప్రయాణించిన మంత్రి జూపల్లి కృష్ణారావు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :** పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ మెట్రోలో ప్రయాణించారు. ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ఎల్బీ నగర్ నుంచి కేపీహెచ్ బీ వరకు ప్రయాణించిన ఆయన తోటి ప్రయాణీకులతో ముచ్చటించారు. ప్రత్యేకంగా చిన్నారులతో మాట్లాడారు. మంత్రితో పాటు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మెట్రోలో వెళ్లారు.

# భారీ వర్షం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :** ప్రభావవంతమైన ప్రాంత వివరణ: హైడ్రా ప్రాంతం సందేశం (ఇంగ్లీష్): హైడ్రా ప్రాంతంపై వరకు జిహెచ్ఎంసివరకు) భారీ వర్షం సంభవించే అవకాశం ఉంది. అనవసరమైన ప్రయాణాన్ని నివారించండి. మీ మార్గాల్లో ట్రాఫిక్ రద్దీ నీటి లాగింగ్ ప్రాంతాల కోసం తనిఖీ చేయండి. మనిషి రంధ్రాలు, ఎలక్ట్రికల్ స్తంభాల నుండి ఉండండి సురక్షితంగా ఉండండి. కమిషనర్ హైడ్రా. సూచన: మీ గమ్యం నుండి బయలుదేరే ముందు మీ మార్గంలో ట్రాఫిక్ రద్దీ కోసం తనిఖీ చేయండి.

# సరూర్ నగర్ శ్రీ ఖిల్లా మైసమ్మ తల్లికిఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :** బీసీలలో చైతన్యం బాగా పెరిగిందని తమ న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుతున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర ఆదివారం సరూర్ నగర్ (ఎన్టీఆర్ నగర్)శ్రీఖిల్లా మైసమ్మ తల్లిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావుతో కలసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎల్బీనగర్-దిల్ సుఖ్ నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యాన అమ్మ వారికి బోనాలు సమర్పించి పండుగ చేశారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై తన గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఎల్బీనగర్ -దిల్ సుఖ్ నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత పదేళ్లుగా మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి పండుగ చేస్తుండడం సంతోషదాయకం అన్నారు.రైతు బిడ్డలమైన మున్నూరుకాపులం పది మందికి అన్నం పెట్టి ఆకలి తీర్చేవాళ్లమని చెప్పారు.మనం మరింత సంఘటితమై ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామన్నారు.మైసమ్మ తల్లి కరుణాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు మనసారా ఆకాంక్షించారు. ఎంపీ రవిచంద్రను సర్దార్ పుటం పురుషోత్తమ రావు, దేవస్థానం ఛైర్మన్ కుంచారపు సురేందర్,ఎల్బీనగర్-దిల్ సుఖ్ నగర్ సంఘం అధ్యక్షులు ఆనంతుల నవీన్, ప్రధాన కార్యదర్శి చక్రం నాగరాజు, కోశాధికారి అకినేపల్లి వేణు తదితరులు పూలమాల,శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ముఖ్య నాయకులు పులిపాటి త్రివేది, తోట రాజు, ఎక్కా రమేష్ గోపాల బాలరాజు, పులిపాటి దామోదర్,మాలి కరుణాకర్, జన్నాయికోడే జగన్మోహన్, ఆరే క్రాంతి, అనికేత్, ఆంజనేయులు, ప్రవీణ్, సురేష్, చిరంజీవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై మైసమ్మ తల్లి జైజై మైసమ్మ తల్లి","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ వద్దిరాజు రవిచంద్ర న్న జిందాబాద్"అంటూ నినాదాలు చేశారు.










# వినియోగదారుల సంతృప్తితోనే వ్యాపార అభివృద్ధి

- **టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్**
- **ఈనాడు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 11వ శాఖను ప్రారంభించిన బండి రమేష్**

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10:** వినియోగదారులు నచ్చే విధంగా సేవలు అందిస్తే ఏ వ్యాపారమైనా అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ ఆంజనేయ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈనాడు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 11వ శాఖను ఆదివారం ప్రారంభించారు. బ్యాంకు చైర్మన్ జెట్టి గోపీచంద్, బండి రమేష్ సమక్షంలో జ్యోతిప్రజ్వలన చేసి శాఖను ప్రారంభించారు. నిర్వాహకులను అభినందించిన



రమేష్, వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత గడువులోపే బ్యాంకు సేవలు అందించాలని సూచించారు. శాఖలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ కె. తులసి ప్రసాద్, మేనేజర్ ఇన్. చక్రవర్తి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# షటిల్ కాక్ తీయబోయి ప్రాణాలు వదిలాడు

- **ట్రాన్స్‌ఫార్మర్ షాక్‌తో బాలుడి దుర్మరణం**

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు10 :** షటిల్ ఆట ఆడుతుండగా ట్రాన్స్‌ఫార్మర్‌పై పడిన షటిల్ కాక్ తీసేందుకు ప్రయత్నించిన బాలుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన ఆదివారం మధ్యాహ్నం కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డ్ పరిధిలోని వసంత్‌నగర్‌లో చోటుచేసుకుంది. కెపిహెచ్బి పోలీస్ పోలీసుల వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా, పి.వి.పాలెం మండలం, ఖజాపాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి కొట్టూరు ప్రేమ్‌చరణ్ కుటుంబంతో కలిసి నగరానికి వచ్చారు. 10వ తేదీ మధ్యాహ్నం తన మరిది ఇంటి వద్ద పయనీర్ ప్రివిలేజ్ అపార్ట్‌మెంట్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌చరణ్ కుమారుడు కొట్టూరు విజయ్ కార్తిక్ (14), మరిది కుమారుడితో కలిసి ఇంటి ప్రాంగణంలో షటిల్ ఆడుతున్నారు. ఆటలో షటిల్‌కాక్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌పై పడడంతో, దాన్ని షటిల్ బ్యాట్‌తో



తీసేందుకు విజయ్ కార్తిక్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకి కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. తండ్రి ప్రేమ్‌చరణ్ సహాయంతో సమీపంలోని ల్యాండ్‌మార్క్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కేసు నమోదు చేసిన కే బి హెచ్ పి ఎస్ఐ నజీర్ మియా దర్యాప్తు చేస్తున్నారు.

## హెూలీ మదర్ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ ప్రిన్సిపల్ ధనలక్ష్మికి ఘనంగా సన్మానం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్



**కాప్రా, ఆగస్టు 10 (నవభూమి న్యూస్):** మీర్పేట హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధి మంగాపురం కాలనీలో హెూలీ మదర్ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ స్థాపించి సేవలు అందిస్తున్నందుకు పూర్వ విద్యార్థులందరూ కలిసి ప్రిన్సిపల్ ఎన్.ధనలక్ష్మి నీ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ లు హాజరైనారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పూర్వ విద్యార్థులందరి సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 1980లో స్థాపించి నీటికి 45 సంవత్సరాలలో ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దారని ప్రశంసిస్తూ రాబోయే కాలంలో విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును గుర్తిస్తూ ఇలాగే పాఠశాల సేవలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

## శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వానం

### మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి



**నాగారం,ఆగస్టు10,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధి ఇందిరా ప్రియదర్శిని వీకర్ సెక్షన్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ని నాగారం నాయకులు కలసి ఆహ్వానించడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించి తేది: 14- 8- 2025 గురువారం రోజున తప్పకుండా శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరవుతానాని తెలిపారు. దానికి ఇందిరా ప్రియదర్శిని కాలనీకి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి దిగ్విజయంగా పూర్తిచేసిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని కాలనీ నాయకులు, పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**నవభూమి/మేడ్చల్ -** ఘట్కేసర్ మండలం కాచవనిసింగారం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి దేవాలయాలను దర్శించుకున్న యువనాయకులు డా:చామకూర భద్రారెడ్డి



## ఎంపీ వద్దిరాజు దివంగత కేంద్ర మాజీ మంత్రి పుంజాలకు ఘన నివాళులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10:** దివంగత కేంద్ర మాజీ మంత్రి,బడుగు బలహీన వర్గాల దిక్సూచి జస్టిస్ పుంజాల శివశంకర్ కి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు. శివశంకర్ గారి 96వ జయంతి (ఆగస్ట్ 10వతేదీ) సందర్భంగా ఆ మహనీయుడు దేశానికి చేసిన విశేష సేవలను ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో గుర్తు చేశారు. శివశంకర్ పట్టుదల,అవిరళ కృషి, కార్యదీక్ష వల్లే మొదట ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో,ఆ తర్వాత జాతీయ స్థాయిలో బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయన్నారు. పేద కుటుంబంలో జన్మించి ఢిల్లీ, పెషావర్,అమృత్ సర్ తదితర చోట్ల తిరిగి అష్టకష్టాలు పడుతూనే విద్యపై మమకారంతో డిగ్రీ పట్టా అందుకున్న చైతన్యమూర్తి శివశంకర్ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, అణచివేతలు రూపుమాయాలంటే ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న మాదిరిగానే బీసీలకు రిజర్వేషన్స్ అవసరం అని భావించి,అందుకు అహర్నిశలు పాటుపడిన ధీశాలి శివశంకర్ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పాలకుల నుంచి సానుకూల స్పందన కరువైనా కూడా ఏ మాత్రం



నిరాశకు లోనుకాకుండా మరింత పట్టుదల,అకుంఠిత దీక్షా దక్షతలతో రిజర్వేషన్స్ సాధించి పెట్టిన శివశంకర్ అభినవ అంబేద్కర్ అని ఎంపీ వద్దిరాజు కొనియాడారు. న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, కేంద్ర మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా, సిక్కిం,కేరళ రాష్ట్రాల గవర్నర్ గా పేద, బడుగు, బలహీన, అల్పసంఖ్యాక వర్గాలకు, దేశానికి శివశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీ రవిచంద్ర శ్లాఘించారు.ఆ మహనీయుడు తెలంగాణ ముద్దుబిడ్డ కావడం మనందరికి గర్వకారణమన్నారు.ఆయన స్ఫూర్తితో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, ట్యాంక్ బండ్ తో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో నిలువెత్తు కాంస్య విగ్రహాలు నెలకొల్పాలని ఎంపీ వద్దిరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జాతీయ స్థాయిలో క్రిటికల్ కేర్‌లో రాందేవ్ రావ్ నర్సులు విజయం

### ■ టాప్ 5లో స్థానం.. హైదరాబాదు నుండి ముగ్గురి ఎంపిక





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9:** క్రిటికల్ కేర్ నర్సింగ్ రంగంలో రాందేవ్ రావు ఆసుపత్రి సిబ్బంది జాతీయస్థాయిలో సత్తా చాటారు. ఇండియన్ డిప్లొమా ఇన్ క్రిటికల్ కేర్ నర్సింగ్ కోర్సులో దేశవ్యాప్తంగా టాప్ 5లో స్థానం సంపాదించారు. నగరంలో ఈ కోర్సులో ఉత్తీర్ణత సాధించిన 12 మందిలో ముగ్గురు రాందేవ్రావు ఆసుపత్రి నర్సులే కావడం విశేషం. ఈ కోర్సు పూర్తి చేసిన వారిలో పి. శోభా రాణి, ఆశ జ్యోతి, జి. రాణి లు ఉన్నారు. మదర్ తెరెస్సా, ఫ్లోరెన్స్ నైటింగేల్‌లను ఆదర్శంగా తీసుకుని, ఆల్ ఇండియా ప్రెసిడెంట్ క్రిటికల్ కేర్ డా. శ్రీనివాస్ సామవేదం, డా. స్మిత, డా. ధృతి పర్యవేక్షణలో అత్యున్నత ప్రమాణాలతో శిక్షణ అందించారు. దేశంలోనే మొదటి పది ర్యాంకుల్లో రెండు ర్యాంకులు రాందేవ్రావు ఆసుపత్రి నర్సులు సాధించారు. ఈ విజయానికి ఆసుపత్రి యాజమాన్యం విక్రందేవ్‌రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు అభినందనలు తెలిపారు. వృత్తి విద్యా కోర్సులు, స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఉచిత శిక్షణ అందిస్తూ సిబ్బందిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇండియన్ డిప్లొమా ఇన్ క్రిటికల్ కేర్ నర్సింగ్ కోర్స్ పూర్తి చేసిన వారికి నెలకు రూ.75వేలు జీతం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మా సిబ్బంది సాధించిన ఈ విజయంతో ఆసుపత్రి ప్రతిష్ట మరింత పెరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిక్షణలు పొందేలా ప్రోత్సహిస్తాం' అని మెడికల్ డైరెక్టర్ డా. కె. కామలాకర్, సీఈవో డా. ఎన్. యోబు లు పేర్కొన్నారు.

## కేపీహెచ్‌బి కాలనీలో జూదగాళ్లపై పోలీసుల దాడి

### ■ పేకాట ఆడుతున్న 12 మంది అరెస్ట్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10 :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు పందెంగా పెట్టి (మూడు ముక్కల ఆట) జూదం ఆడుతున్న 12 మందిని కేపీహెచ్ పి పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో పోలీసులు మొత్తం రూ.16,410 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 52 కార్డుల రెండు సెట్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం%ా% ఆగస్టు 10 సాయంత్రం 6 గంటల ప్రాంతంలో భువన విజయ గ్రౌండ్స్ (ఎంఐజి 719) సమీపంలోని ఓ షెడ్‌లో జూదం జరుగుతోందని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.లింగం కు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేసి, ఇద్దరు గౌరవనీయ మధ్య వర్తులను ఏర్పాటు చేసి, సిబ్బందితో కలిసి సాయంత్రం 7.30 గంటలకు దాడి నిర్వహించారు. దాడి సమయంలో షెడ్‌లో 12 మంది ఒక వలయాకారంలో కూర్చొని, తమ ముందు డబ్బులు పెట్టి 3 కార్డుల ఆట ఆడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని మధ్యవర్తుల సమక్షంలో విచారించగా, ప్రధాన నిందితుడు కేళ్ల శ్రీనివాస్ (కేటరింగ్ వ్యాపారి) మాట్లాడుతూ, సెలవు దినాల్లో తాను తన స్నేహితులు, సహచరులతో కలిసి ఇలాగే పందెం కాసి 3 కార్డుల ఆట ఆడుతుంటానని, ఆ రోజు సాయంత్రం 5 గంటల నుండి ఆట కొనసాగుతోందని, అప్పుడే పోలీసులు పట్టుకున్నారని ఒప్పుకున్నాడు. దాడిలో పట్టుబడిన 12 మంది నిందితులు ఉన్నారు. వారిలో కేళ్ల శ్రీనివాస్, భోగడి దినేష్‌కుమార్, గోనా ఏడుకొండల్, మొగలాకు శ్రీనివాస్, బునుకోలు ప్రదీప్, షేక్ బాషా, కుర్రు సతీష్, దామోదర్ సేతుమాధవం, గలింకి శ్రీనివాస్, పెద్ది రెడ్డి వంశీ సాయి శేష్, రాయపు రెడ్డి సాయి వెంకట్, భారత్ సాయి చరణ్ లు ఉన్నారు. జూదంలో వాడిన మొత్తం రూ.16,410 నగదు, 10 సెల్‌ఫోన్లు, 52 కార్డుల రెండు సెట్లు స్వాధీనం చేసుకొని, సీజ్ పంచనామా ప్రకారం రికార్డు చేశారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను కెపిహెచ్బి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు విచారణ అధికారి ఎస్ఐ ఎం.మల్లేశం తెలిపారు.

## వర వినాయక దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

### పాల్గొన్న మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10:** మచ్చ బొల్లారం డివిజన్ మధురా నగర్ కాలనీలో నూతనంగా వరసిద్ధి మహా గణపతి స్థిర ప్రతిష్ట మహోత్సవం లు మూడు రోజులుగా జరుగుతున్న మహోత్సవ కార్యక్రమం ఈరోజు విగ్రహ ప్రతిష్టతో పరిసమాప్తమైనవి చివరి రోజు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అల్వాల్ ప్రాంతవాసులు ఆయురారోగ్య అష్టైశ్వర్య సుఖశాంతులతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మధుర నగర్ కాలనీ ప్రెసిడెంట్ పడాల సుధాకర్ శివ కుమార్ , రాజగోపాల్ రెడ్డి , భాస్కర్ నవీన్ కొండల్ రెడ్డి పురుషోత్తం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అజయ్ రెడ్డి నాయకులు డోలి రమేష్, 12 కాలనీల చైర్మన్ మన్మధ రెడ్డి, సురేష్, ఢిల్లీ పరమేష్ చరణ్ గిరి మహేష్ పాల్గొన్నారు

## కోడి పందాలు ఆడుతున్న నలుగురి అరెస్టు




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10 :** శంషీ గూడలో కోడిపందే నిర్వహిస్తున్న నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.6,200 నగదు, నలుగు సెల్‌ఫోన్లు, నాలుగు కోళ్లు, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం విలువ సుమారు రూ.66,200 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం%ౌ% 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో షామ్‌షిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలోని ఓ మైదానంలో కొందరు వ్యక్తులు కోడిపందే నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. ఎస్ఐ నరసింహ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని నలుగురిని పట్టుకున్నారు. అరెస్ట్ అయిన వారు చిలకలపల్లి కోట సత్యనారాయణ (34), ఈతతుల రమేష్ (36), కాంత్రకొండ మణికొండ (34), బయ్యారపు లక్ష్మణ్ (33)గా పోలీసులు గుర్తించారు. వీరంతా సులభంగా డబ్బు సంపాదన కోసం కోడిపందే నిర్వహిస్తున్నట్టు విచారణలో ఒప్పుకున్నారు. పట్టుబడిన వారిని స్వాధీనం చేసుకున్న వస్తువులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్
- ప్రధాన కార్యదర్శి పోతురాజు శ్రీనివాస్
- కౌకూర్‌లో 81వ వారం జ్ఞానమాల










**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10 :** వారం వారం నిర్వహిస్తున్న జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరాజు శ్రీనివాస పిలుపునిచ్చారు . ఆదివారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో కౌకూర్ లో 81 వ వారం జ్ఞాన మాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివారం తప్పనిసరిగా నానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కౌకుల్లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వారి జేబీఎస్ సలహాదారులు జి పి శ్యామ్ రావు. డి టెన్ శ్యామ్ రావు. మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల నరసింహ.డిఎల్ సర్వీస్. మొదలగువారు మహనీయులకు పూలమాలంకరణ చేయగా. మహిళా నాయకురాలు శ్రీమతి డి జయమ్మ దళితురత్న పోత రాజు శ్రీనివాస్. పేరుపల్లి రాజేష్ .ఆర్ విరన్ కుమార్. వై రవి. రవి కామ్లే. మొదలగు వారు పాల్గొని. మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు

**యాప్రాల్ లో 83 వ వారం జ్ఞానమాల**

యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో ఆదివారం 83 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతముగా కొనసాగింది ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల నర్సింగరావు బుర్కా కృష్ణ కే బాలయ్య మాణిక్ రాజ్ మాలరాజు బిక్షపతి రాము మున్నగవారు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వారిఅందరికీ సంఘము తరపున ధన్యవాదములు తెలిపారు.

**లోతుకుంటలో 127 వ వారం జ్ఞానమాల**

అల్వాల్ లోని లోతుకుంటలో 127 వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు . కార్యక్రమంలో జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు అస శ్రీరాములు , శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

**ఆనంద్ బాగ్ చౌరస్తాలో 204 వ వారం జ్ఞానమాల .**

మల్కాజ్గిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో 204 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో న్యాయవాది వెంకట్రావు , రాజయ్య, కొల్లిపాక రామ్మోహన్ , భాను ప్రకాష్ , రమేష్, డాలర్ ప్రసాద్, రాజగోపాల్, సద్గురులు పాల్గొన్నారు

# కట్టెల వ్యాపారి దారుణ హత్య

- పట్టపగలే కట్టెల వ్యాపారిని పొడిచి హత్య
- ప్రత్యర్థి ఉండకూడదనే పథకం ప్రకారం చంపేశారు
- హంతకుల కోసం గాలిస్తున్న మియాపూర్ పోలీసులు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 10:** హాఫీజ్ పేట రైల్వే స్టేషన్ సమీపంలో పట్టపగలే దారుణ హత్య జరిగింది. కట్టెలు అమ్ముకునే చిరు వ్యాపారిని ఇతర వ్యాపారస్తుల కుటుంబ సభ్యులు కలిసి అంతమొందించారు. అతని ఎదుగుదలను ఓర్వలేకనే పథకం ప్రకారం చంపేసినట్టు స్థానికులు, పోలీసులు భావిస్తున్నారు. ఈ హత్యోదంతం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. వనపర్తికి చెందిన శ్రీను గత ఐదేళ్లుగా హాఫీజ్ పేట రైల్వే స్టేషన్ సమీపంలో మంజీరా పైపులైను రోడ్డులో కట్టెల దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇక్కడ ఉన్న ఇతర కట్టెల దుకాణాల కంటే శ్రీను వ్యాపారం బాగా నడుస్తుండడంతో మిగతా వ్యాపారస్తులు ఇతనిపై కక్ష్య పెంచుకున్నారు. హాఫీజ్ పేట రైల్వే స్టేషన్ ఎదురుగా గల యూత్ కాలనీకి చెందిన మోయిజ్, పరిసర దుకాణదారులతో మృతుడికి వ్యాపార గొడవలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ప్రత్యర్థి కట్టెల వ్యాపారి కుటుంబ సభ్యులు ఆదివారం మధ్యాహ్నం వాటర్ వర్క్స్ రిజర్వాయర్ బ్యాక్ గేట్ వద్ద శ్రీనుపై దాడి చేశారు. కట్టెల వ్యాపారి కుటుంబ సభ్యుడైన సాహిల్ శ్రీనును కత్తితో పొడిచి హత్య చేశాడు. తీవ్ర గాయాల పాలైన శ్రీను అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు గమనించి మదీనగూడలోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనలో నిందితులైన నలుగురు పైగా వ్యక్తులు ఒకే కుటుంబానికి చెందినవారు కావడం గమనార్హం.

వ్యాపార సంబంధిత గొడవలు, పరిసర దుకాణదారులతో తలెత్తిన వివాదాల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ తెలిపారు. శ్రీనును హత్య చేసిన దుండగుల్లో షాహిల్ తో పాటు మరికొందరి ప్రమేయం ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న మియాపూర్ పోలీసులు హత్యకు దారితీసిన వివరాలను సేకరించారు. శవ పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవఖానకు తరలించారు. ఓల్డ్ హాఫీజ్ పేటలోని యూత్ కాలనీకి చెందిన హంతకులను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ పి.శివ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, వంగవీడు, మాధీరా మాండల్ ఫౌండేషన్ స్టోన్ లేయింగ్ వేడుకలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :** ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఆపండి ప్రతిరోజూ 11 టిఎంసి నీటిని మళ్లించినట్లయితే, నల్గోండా మరియు ఖామ్మామ్ జిల్లాల రైతులు తీవ్రమైన నష్టాలను చవిచూస్తారు. శ్రీసైలాం ప్రాజెక్ట్ కేవలం 25 రోజుల్లో ఖాళీ చేయబడుతుంది. గిరిజనుల పట్ల ఏదైనా నిజమైన ఆందోళన ఉంటే, రెండు లక్షల ఎకరాలను మునిగిపోకుండా కాపాడటానికి పోలావరం ప్రాజెక్ట్ యొక్క ఎత్తును తగ్గించాలి. మేము బనకాచెర్లాకు ఎప్పటికీ అంగీకరించము. 10 అసెంబ్లీ సీట్లలో 9 ఏళ్ళలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని నిర్ధారించిన పూర్వ ఖమ్మమ్ జిల్లా కాంగ్రెస్ కార్మికులకు నా వందనం జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఫౌండేషన్ స్టోన్ వేసిన తరువాత ఆదివారం జరిగిన భారీ బహిరంగ సభలో, వంగవీడు, మాధీరా మాండల్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డీ, కోమాటైర్డ్ వెంకట రెడ్డి, వాకితి శ్రీహారీ, డిప్యూటి సిఎం సిఎం భట్టులో నిర్మించబోయే ఫౌండేషన్ రాయిని నిర్మించారుశ్రీశైలం ఎగువ భాగం నుండి పోతిరెడ్డిపాడు లిఫ్ట్ వ్యవస్థ ద్వారా రోజుకు 11 టిఎంసిని మళ్లింపు చేయడాన్ని వెంటనే ఆపాలని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడును కోరినట్లు విక్రమార్కా మల్లు చెప్పారు. నాగార్జున సాగర్ యొక్క ఎడమ కాలువ గుండా రోజుకు కేవలం 1 టిఎంసి కేవలం 1 టిఎంసి లక్షలాది ఎకరాల వాసిటేస్, పోతిర్డిపాడు ద్వారా రోజుకు 11 టిఎంసిని మళ్లించడం పూర్వపు నల్గాండా మరియు ఖామ్మామ్ జిల్లాల రైతులకు తీవ్రమైన అన్యాయానికి కారణమవుతుందని ఆయన వివరించారు. ఈ మళ్లింపు ఫలితంగా శ్రీసైలాం ప్రాజెక్ట్ 25 రోజుల్లో మాత్రమ

# రోస్టర్ విధానం సవరించండి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :** తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి "రేవంత్ రెడ్డి చేసిన "ఎస్సీవర్గీకరణ వలన రోస్టర్ విధానంతో" లిమాల, మాల అనుబంధ కులాలకులి చేసిన అన్యాయం" పైన... రాష్ట్రస్థాయి.. మాల ఉద్యోగ సంఘాల నాయకులతో. మాల సంఘాల అధ్యక్షులు. మాల యువజన సంఘాల అధ్యక్షులతో మాల విద్యార్థి సంఘాల నాయకులతో. లిరౌండ్‌లి లిటేబుల్ సమావేశంలి ".. దయచేసి తెలంగాణలోని 40 లక్షల మంది మాలల భవిష్యత్తు కోసం మాల జాతి పరిరక్షణకోసం.. అందరం కలిసికట్టుగా పోరాడుదాం.. ఈ యొక్క ధర్మపోరాటానికి మాల సంఘాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని. మా విజ్ఞప్తి. తెలంగాణలో మాలలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న నాయకులకు.. మాలోళ్ళ ప్రతాపం చూపిద్దాం. రండి కదలి రండి . తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ తేదీ 10- 8- 2025బీ ఆదివారం, మధ్యాహ్నంబీ 1:00 గంటలకు, స్థలం: సోమాజిగూడ ప్రెస్ క్లబ్, హైదరాబాద్. జరిగింది

# అమ్మవారి ఆశీస్సులు అందరి ఉండాలి



**మేడ్చల్ - ఆగష్టు 10:(నవభూమి ప్రతినిధి)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోనాల పండుగ సందర్భంగా రాజీవ్ గాంధీ నగర్ లో నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో మేడ్చల్ ఎమ్మెల్యే మాల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శనం చేసుకోవడం జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నైస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గోని ప్రారంభించడం జరిగింది.

## పందిళ్ళపల్లిలో ఘనంగా బోనాల పండుగ

**చింతకాని, నవభూమి, ఆగస్టు 10:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. యాదవ కుల పెద్ద రేఖ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తొలి బోనం సమర్పించగా గ్రామస్తులందరూ తమ ఇష్టదైవానికి బోనాల తో పాటు పసుపు, కుంకుమలు సమర్పించి ఇష్టదైవాన్ని పూజించుకున్నారు. అంత ముందు గ్రామంలో మంగళ వాయిద్యాలు, డీజే లతో ముత్యాల తల్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తమ ముడుపులను సమర్పించుకున్నారు.

# రామ్ గోపాల్ ఎంక్లేవ్ కాలనీవాసుల సమస్య పరిష్కరిస్తాం

- రూ.20 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనుల ప్రారంభం
- కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటర్ సభ్యురాలు భానుకా నర్మదా మల్లికార్జున్





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 6వ వార్డ్ లో రాంగోపాల్ ఎన్క్లేవ్ లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులు రూపాయలు 20 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ ఈరోజు నాకు ఎంతో ఆనందంగా ఉంది. చాలాకాలంగా మీరు కోరుతున్న డ్రైనేజీ నూతన పైప్‌లైన్ నిర్మాణం పనులు ప్రారంభించడం. గతంలో నేను వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో ఛేసిన అభివృద్ధి తప్ప ఆ తర్వాత ఎలాంటి పనులు కాలేదన్నారు. అనంతరం కాలనీ ప్రెసిడెంట్ మానయ్య మాట్లాడుతూ నర్మద ని కలసి మా కాలనీ సమస్యలను వివరించగా నర్మద మల్లికార్జున్ స్పదించి ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే మేము, ముందుగా మీ కాలనీ డ్రైనేజీ పనులను పూర్తి చేసి, తరువాత రోడ్ల నిర్మాణం చేపడతామని తెలియజేసారు. కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మీ హయాంలో డ్రైనేజీ, తారు రోడ్డు, బి.టి.రోడ్డు మరియు మంచి నీటి పైపులైను పనులు జరిగినందుకు, అధేవిదముగ మళ్ళీ నామినేటెడ్ సభ్యురాలుగా అభివృద్ధి పనులు చే యడం ఛాల సంతోషం ఉందన్నారు. రాబోయే రోజుల్లో మన పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ సహకారంతో పలు అభివృద్ధి పనులు ఛేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం ఛేస్తూన్నామని భానుక నర్మదమల్లికార్జున్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్ , బిజెపి సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి,మరియు కాలనీ వాసులు రమేష్ రెడ్డి , ప్రెసిడెంట్ , మనాయ్య,సుకుమార్,శ్రీధర్,ప్రసాద్, శారద, రాజకన్య గడియ మరియు తదితర కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు రాకేష్ -మేఘనలను ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్ర సమీప బంధువులు నెల్లుట్ల ఉపేందర్-ఉమ దంపతుల ఏకైక కుమార్తె మేఘన పెళ్లి కరీమాబాద్ వాస్తవ్యులు ఆకుతోట రమేష్ -మంజుల దంపతుల ద్వితీయ కుమారుడు రాకేష్ తో వరంగల్ హంటర్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన వధూవరులను ఎంపీ రవిచంద్ర చిన్నమ్మ వద్దిరాజు కమలమ్మ,పెద్ద వదినె వద్దిరాజు శశిరేఖ,బావ-చెల్లెలు శీలం సత్యనారాయణ -లక్ష్మీ,తమ్ముళ్లు వద్దిరాజు మోహన్,వద్దిరాజు వెంకటేశ్వర్లు,పెద్దన్న వద్దిరాజు కిషన్ కుమారుడు శ్రీనివాస్, వియ్యంకుడు బోరిగం సోమయ్య, అల్లుడు బోరిగం విజయ్,అన్న కుమారుడు వద్దిరాజు రమేష్ , సన్నిహితులు కూసం శ్రీనివాస్ తదితరులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.నూతన వధూవరుల తల్లితండ్రులు ఉపేందర్-ఉమ, రమేష్ -మంజుల, వద్దిరాజు శ్రీనివాస్-రజిత తదితరులకు ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్వీఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్‌ను ప్రారంభించిన వడ్డేపల్లి

- యువత క్రీడలలో చురుకుగా పాల్గొనాలి
- క్రీడల్లో దేశానికి గౌరవం తీసుకురావాలి
- ఆటలు స్నేహభావం, ఐక్యత శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలిగిస్తాయి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జయానగర్ ఏ ఎం వై స్పోర్ట్స్ అరేనాలో ఎన్వీఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. వివేకానంద నగర్ 122వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డా. ఎన్. వంశి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో స్థానిక యువతతో పాటు పలువురు క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు టోర్నమెంట్‌ను ప్రారంభించి ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు స్నేహభావం, ఐక్యత పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలిగిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, గెలిచిన వారిని అభినందించడంతో పాటు ఓడిన వారిని గౌరవించాలని సూచించారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశానికి గౌరవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ గౌడ్, గోపాల్ రావు, వేణు, రేపన్ రాజు, కృష్ణ తదితరులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తన ప్రియురాలితో మాట్లాడాడన్న అనుమానంతో యువకుడిపై బ్లేడ్‌తో దాడి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19 :** తాను ప్రేమిస్తున్న అమ్మాయితో మాట్లాడాడన్న అనుమానంతో ఓ వ్యక్తి యువకుడిపై బ్లేడ్‌తో దాడి చేసిన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూసాపేట్ జనతా నగర్‌లో గత నాలుగేళ్లుగా నివాసం ఉంటున్న బతవల్ బర్ధన్ (33) స్థానిక చర్చి వద్ద ఉండగా, మూసాపేట్‌కు చెందిన బోస్ అలియాస్ భాస్కర్ అక్కడికి వచ్చి తన లవర్‌తో ఎందుకు మాట్లాడుతున్నావంటూ వాగ్వాదం ప్రారంభించాడు. తరువాత భాస్కర్ తన జేబులో ఉన్న బ్లేడ్‌తో ఒక్క సారిగా బర్ధన్ గొంతుపై దాడి చేశాడు. దీంతో బర్ధన్ గొంతు కోసుకుని తీవ్ర రక్తస్రావం జరిగింది. స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పారిపోయిన భాస్కర్ కోసం గాలింపు ప్రారంభించామని కూకట్పల్లి పోలీసులు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి ఘనంగా బోనాల పండుగ



**కుత్బుల్లాపూర్- ఆగస్టు 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుందిగల్ లో శ్రీశ్రీ పోచమ్మ తల్లీ బోనాల పండుగాలి సందర్బంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యక పూజలు చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ కోలన్ హన్మంత్ రెడ్డి గారులి అనంతరం హన్మంతన్న మాట్లాడుతు నియోజకర్గ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి కోరారు

# అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లీ ఆలయ వార్షికోవతావాలు సందర్బంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యక పూజలు చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతు నియోజకర్గ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి కోరారు.

# పెద్ద తండాలో తేజ్ వేడుకలు



**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 10 :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండలో తీజ్ సంబురాలను బంజారాలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. దీనికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, షేక్ జానీ, సైదులు, గడ్డ, అశోకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవతల బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్ తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, సాయి యాదవ్, శంకర్ నాయక్, అనంత స్వామి, షామీర్పేట్ హనుమంతరావు, ఎక్స్ ఎంపీటీసీలు రామరాజు, మహేష్, నరేందర్, వెంకటేష్, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ రామ్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, ఈ శ్రీనివాస్,



యువ నాయకులు విష్ణు యాదవ్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మాల పోచమ్మ ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట మహొత్సవం కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీమల్లంపేటలో శ్రీశ్రీశ్రీ మాల పోచమ్మ మరియు ఎల్లమ్మ తల్లి వార్ల విగ్రహ ప్రతిష్ట మహొత్సవంలో కళ్యాణం లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ కార్యక్రమం మరియు కళ్యాణ



పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్లు ఎంబరి లక్ష్మీ ఆంజనేయులు, అర్కల అనంతస్వామి ముదిరాజ్, షామీర్పేట్ హనుమంతరావు, మాజీ ఉప సర్పంచ్లు కుంట్ల అమర్నాథ్, రాఘవేందర్ గౌడ్, వార్డు ప్రెసిడెంట్లు రమేష్ ముదిరాజ్, ఉప్పరి లక్ష్మణ్, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దుండిగల్ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ తల్లి బోనాల జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం

**కుత్బుల్లాపూర్ ,- ఆగస్టు 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ లో శ్రీ శ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ తల్లి బోనాల జాతరలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. దుండిగల్ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యలతో, సుఖసంతో షాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కుమార్ బాబా, ఆలయ కమిటీ చైర్మన్ దత్తుల కృష్ణ యాదవ్,విశ్వనాథ్ గౌడ్,నర్సింహా రావు,ఉదయ్ గౌడ్, జక్కుల మల్లేశ్ గౌడ్, ప్రేమ్ పటేల్, మాజీ ఎంపీటీసీ నరేందర్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, టిఎస్సిఎస్ వైస్ చైర్మన్



కృష్ణ, కిరణ్ గౌడ్,కావలి శశికుమార్ గార్లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# నీటి సంరక్షణ, చెట్ల నాటకం, వర్షపు నీటి సంగ్రహం తెలంగాణలో తప్పనిసరి మార్గదర్శకాలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :** పరిసరాల సంరక్షణ అభివృద్ధి మండలి ప్రకటన "నీటి సంరక్షణ, చెట్ల నాటకం, వర్షపు నీటి సంగ్రహం తెలంగాణలో తప్పనిసరి మార్గదర్శకాలు" పరిసరాల సంరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చైర్మన్ శ్రీ రంగయ్య ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వం వాటర్ వర్క్స్ శాఖకు పలు సూచనలు చేశారు.

# ప్రజలను చైతన్యపర్చడంలో గద్దర్ తనకుతానే సాటి

**మేడ్చల్ - ఆగస్టు 10:(నవభూమి ప్రతినిధి)** నా దేశంలో, నా ప్రజలు ఎంత కాలం మనుషులుగా గుర్తించబడరో అంతకాలం ఈ తిరుగుబాటు గీతం పాడుతునే ఉంటాను, నా జాతి నా వారసత్వానికి కొనసాగిస్తోంది- ప్రజా యుద్ధనౌక గద్దర్ 2వ వర్ధంతి సందర్భంగాప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వేతర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 226వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా కడప రవి(సభ్యుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కడప రవి మాట్లాడుతూ భారత దేశం లో అవతార పురుషుడు ఎవరైనా ఉన్నారు అంటే అది డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ అని తెలియజేసారు. భారత దేశం లో అంటరానితనం, అస్పృశ్యత, లింగం, మతం, కుల దురహంకార దాడుల సంస్కృతిలో ప్రజాస్వామిక విలువలు, మానవీయ విలువలు అనుభవిస్తున్న వారికీ బాబాసాహెబ్ ఎపుడు తోడు ఉంటారు అని తెలియజేసారు. యువత మొత్తం డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ ఆలోచన విధానం అనుగుణంగా కుల, మతాల, ప్రాంతాల, లింగ వివక్ష లేకుండా ప్రబుద్ధ భరత్ నిర్మాణానికి పాటుపడాలని కోరారు. అందరూ కూడా అంబెడ్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈరోజు కార్యక్రమంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 2వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా యం.అరుణ్ కుమార్ వారి జీవిత చరిత్రని తెలియజేయటం జరిగింది. ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. ప్రజా గాయకుడు గద్దర్ జీవితంలో అనేక మైలురాళ్లు ఉన్నాయి. సాధారణ కుటుంబంలో పుట్టిన గద్దర్ అసాధారణ స్థాయిలో ప్రజాదరణ పొందాడు. ప్రజలను చైతన్యం చేయడంలో తనకు తానే సాటి అనిపించుకున్నాడు. కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యాడు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల్లో ఎనలేని అభిమానం సంపాదించుకున్నాడు. గుమ్మడి విట్టల్ రావు 31 జనవరి, 1949న మెదక్ జిల్లా తూప్రాన్‌లో జన్మించారు. అతని తండ్రి పేరు శేషయ్య, తల్లి లచ్చుమమ్మ. అతని తల్లిదండ్రులు కూలి పని చేసేవారు. అతను నిజామాబాద్ జిల్లా బోధన్‌లో తన ప్రాథమిక పాఠశాల విద్యను అభ్యసించాడు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రీ యూనివర్శిటీ కోర్సు పూర్తి చేసిన తర్వాత, అతను మెకానికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని అభ్యసించడానికి %=జుజఔ%లో చేరాడు. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత కొంత కాలం పాటు కెనరా బ్యాంకులో క్లర్క్‌గా పనిచేశాడు. ఆ ఉద్యోగం తృప్తిని ఇవ్వకపోవడంతో ఉద్యోగాన్ని వదిలిపెట్టాడు. విప్లవ రాజకీయాలకు చేరువ అయ్యాడు. కొంత కాలం పాటు రహస్య జీవితం గడిపాడు. సీపీఐ ఎంఎల్ గ్రూప్‌లో చేరాడు. కొంత కాలం తర్వాత జన నాట్య మండలిని ప్రారంభించాడు. పీపుల్స్ వార్ గ్రూప్ సాంస్కృతిక విభాగంగా జన నాట్య మండలి ప్రజల్లో చైతన్యం నింపింది. 1969లో విట్టల్ రావు గద్దర్ త్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో పాల్గొన్నారు. తెలంగాణ సమస్యపై అవగాహన కల్పించేందుకు మహాత్మాగాంధీ పేరిట బుర్రకథ బృందాన్ని ఏర్పాటు చేశారు. కొంతకాలం పాటు, అతను భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం కుటుంబ నియంత్రణ, ఇతర సామాజిక ఇతివృత్తాలపై ప్రదర్శనలు ఇచ్చాడు. చిత్ర దర్శకుడు, 'ఆర్ట్ లవర్స్ అసోసియేషన్' అనే ఫోరమ్ వ్యవస్థాపకుడు బి.నర్సింగరావు గద్దర్‌ని గమనించి అతని నటనకు



ముగ్ధుడయ్యారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఒక కార్యక్రమంలో ప్రదర్శన ఇవ్వమని ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమం తరువాత, గద్దర్ ఆదివారం ఆర్ట్ లవర్స్ ఫోరమ్ యొక్క వారపు సమావేశాలకు హాజరు కావడం ప్రారంభించాడు. బి.నర్సింగరావు కూడా తన వెంట ఏదైనా రాసి తీసుకురావాలని కోరారు. తదుపరి వారపు సమావేశంలో, గద్దర్ తన మొదటి పాట %-% అపురో రిక్షా స్టాప్ రిక్షాని పాట ఆలపించాడు. నర్సింగరావు పాటను వారి జీవితాలతో, వారి శ్రమతో ముడిపెట్టేలా మార్పులు చేయాలని సూచించారు. అప్పుడు గద్దర్ ఆదివారం సమావేశాలకు రెగ్యులర్ గా వచ్చేవాడు. ఆ క్రమంలో అనేక పాటలు రాశాడు. వారు తమ మొదటి పాటల పుస్తకాన్ని ముద్రించారు. దీనికి "గద్దర్" అని పేరు పెట్టారు. పంజాబ్‌లోని ప్రసిద్ధ గదర్ పార్టీ తర్వాత. వీధుల్లో ప్రదర్శనలు ఇవ్వడానికి వెళ్ళినప్పుడల్లా, ప్రజలు "గద్దర్ ప్రజలు వచ్చారు" అని చెప్పడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఆ పేరు తనకు నిలిచిపోయింది. అప్పటి నుంచి విట్టల్రావును గద్దర్ అని పిలుస్తున్నారు. ఇంతలో బి నర్సింగ్ రావు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్-లెనినిస్టో ముడిపడి ఉన్నారని గద్దర్‌కు తెలిసింది. మెల్లగా గద్దర్ కూడా పార్టీకి దగ్గరయ్యారు. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం పుంజుకోవడంతో గద్దర్ మరోసారి తెలంగాణ వాదానికి మద్దతు తెలపడం ప్రారంభించి అట్టడుగు వర్గాల, ముఖ్యంగా దళితులు, వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం పోరాడుతున్న వారందరికీ తన బలమైన మద్దతును ప్రకటించారు. హార్డ్‌కోర్ కమ్యూనిస్ట్ అయినప్పటికీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించే భారతదేశంలోని కొన్ని కమ్యూనిస్ట్ పార్టీల ఆలోచనలను పంచుకున్నారు. రాష్ట్రంలోని %ాజ%లు, %దీజ%లతో సమానంగా షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు రాజకీయ ప్రాతినిధ్యం ఉన్న సామాజిక న్యాయం కోసం తెలంగాణ కోసం పోరాడుతున్న వారితో తాను బలంగా ఉన్నానని ఓ టీవీ ఇంటర్వ్యూలలో అతను స్పష్టం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన గద్దర్ 2001 నుంచి జరిగిన మలి తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించాడు. తన పాటలతో తెలంగాణ ప్రజల్లో చైతన్యం రేకెత్తించాడు. తెలంగాణలో అనేక గ్రామాల్లో పర్యటించి తన పాటలతో ప్రజల్లో ఉత్తేజాన్ని కలిగించాడు. తెలంగాణ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశాడు. ఏప్రిల్ 1997లో అతనిపై హత్యాయత్నం జరిగింది. అతనిపై మూడు బుల్లెట్లు కాల్చబడ్డాయి. అయినా కూడా అతను ప్రాణాలతో బయటపడ్డాడు. ఆయన నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చికిత్స చేయించుకోగా..ఒక బుల్లెట్ ఇంకా తన శరీరంలోనే ఉన్నట్లు తెలిసింది. మావోయిస్టులకు మద్దతుదారుగా చాలా కాలం పాటు కొనసాగిన గద్దర్ ప్రత్యక్ష





ఎన్నికల పై వ్యతిరేకత కనబరిచేవాడు. బ్యాలెట్ కంటే బుల్లెట్ అనే శక్తివంతమైనదని గద్దర్ ప్రగాఢ విశ్వాసం. 2017 నుంచి గద్దర్ వైఖరిలో మార్పు వచ్చింది. మావోయిస్టులతో సంబంధాలను పూర్తిగా తెంచుకున్నాడు. తనకు తాను అంబేద్కర్ వాదిగా ప్రకటించుకున్నాడు. ఎన్నికల పట్ల అప్పటి వరకు వ్యతిరేకత ప్రదర్శించిన గద్దర్ 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా తన ఓటు హక్కు వినియోగించుకున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన కొన్ని నెలలకే నక్సల్స్ తో చర్చలకు చొరవ తీసుకున్నారు. 2004 లో జరిగిన ఆ చర్చల్లో గద్దర్ కీలక పాత్ర పోషించాడు. విప్లవ కవి వరవరరావు, విప్లవ నాయకుడు కళ్యాణ్ రావు తదితరులు నక్సల్స్ , ప్రభుత్వం మధ్య చర్చలు సాకారం అయ్యేలా చూశారు. వయసు పై బడుతున్నా%ౌ%ప్రజా చైతన్య కార్యక్రమాల్లో పాల్గొనడం తగ్గించలేదు. ఈ ఏడాది జూన్ నెలలో గద్దర్ ప్రజా పార్టీ పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించాడు. వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచేందుకు సమాయత్తం అవుతున్నాడు. ఇటువంటి తరుణంలో కాలం కాటు వేసింది. కోట్లాది మంది అభిమానులను వీడి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు అని తెలియజేసారు. అరుణ్ కుమార్(ప్రబుద్ధ భరత్ ఇంటర్నేషనల్-సామాన్యకర్త). ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు అరుణ్ కుమార్(ప్రబుద్ధ భరత్ ఇంటర్నేషనల్-సామాన్యకర్త).

ఈ కార్యక్రమం లో కట్కూరి నర్సింగరావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఈ డబ్లు ఎస్ కాలనీ), చల్లాపురం నారాయణ, ఇ జగదీష్, గంగారాం అంజయ్య, డి శ్రీకాంత్, ఇమహేశ్వరి, డి. శ్రీకాంత్, డి. సిద్దయ్య, ఎస్ కృష్ణం రాజు, సి ఉపేందర్, ఇ విష్ణు, బి వివేక్, ఎ లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బౌరంపేట శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల వేడుక

■ **శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి శ్రావణమాస బోనాల కార్యక్రమం**

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి శ్రావణమాస బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అర్కల అనంత స్వామి ముదిరాజ్, సాయి యాదవ్, షామీర్పేట్ హనుమంతరావు, కోర్ర శంకర్ నాయక్, 125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, సత్తి రెడ్డి, మహిపాల్ రెడ్డి, 24 వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ఆకుల బాబు, రవీందర్ నాయక్, బైండ్ల గోపాల్, బాలకృష్ణ, విష్ణు, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







